ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
డాక్టర్ బీఆర్ అంబేద్కర్
కోనసీమ జిల్లా వార్తలు



నమో వేంకటేశాయ!

- రాజమండ్రి- తిరుపతి విమాన సర్వీసు ప్రారంభం
- తొలి మూడునెలలపాటు టిక్కెట్ ధర రూ.1999, రూ.4,000

10



నూతన విమాన సర్వీసును జెండా ఊపి ప్రారంభిస్తున్న మంత్రి కందుల దుర్గేష్, ఎమ్మెల్యేలు

ఘనంగా బాలయోగి జయంతి



అమలాపురంలోని జీఎంసీ బాలయోగి ఘాట్ వద్ద నివాళులర్పించిన ప్రజాప్రతినిధులు, ఇతర నాయకులు

10

జీఎస్టీ 2.0 తగ్గింపుతో అన్ని వర్గాలకు మేలు

- తగ్గింపు రేట్లను ప్రతి దుకాణం వద్ద ప్రదర్శించాలి
- కలెక్టర్ మహేష్‌కుమార్

అంబాజీపేట, అక్టోబరు 1(ఆంధ్రజ్యోతి): కేంద్రప్రభుత్వం ప్రకటించిన వస్తు సేవల పన్ను తగ్గింపు జీఎస్టీ 2.0తో అన్నివర్గాల ప్రజలకు మేలుజరుగుతుందని, రైతులకు ట్రాక్టర్స్ విడిభాగాలు, సూక్ష్మపోషకాలు ఎరువులు, వ్యవసాయ పనిముట్లు వంటి బహుళ ప్రయోజనాలనపై రైతులకు విస్తృత ప్రచారం నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్ సూచించారు. అంబాజీపేట మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వ్యవసాయ, ఉద్యాన, పశుసంవర్ధక మైక్రోడ్రిప్ ఇరిగేషన్ రంగాల్లో తగ్గిన పరికరాల ధరలపై రైతులకు అవగాహన కల్పించాలన్నారు. గతనెల 22నుంచి జీఎస్టీ ప్రయోజనాలు అమలులోకి వచ్చాయన్నారు. మిగతాది 10వ పేజీలో..

దసరా ఊరేగింపులకు..
భారీ భద్రత

- డ్రోన్, సీసీ కెమెరాలు, బాడీ కెమెరాలతో పటిష్ట నిఘా
- బందోబస్తు ఏర్పాట్లు వెల్లడించిన ఎస్పీ రాహుల్ మీనా



అమలాపురం, అక్టోబరు 1(ఆంధ్రజ్యోతి): విజయదశమి పర్వదినం సందర్భంగా గురువారం అమలాపురం పట్టణంలో ఏడు వీధుల్లో జరిగే ఊరేగింపులకు భారీ బందోబస్తు చర్యలు చేపట్టినట్టు డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమజిల్లా ఎస్పీ రాహుల్‌మీనా తెలిపారు. పోలీసు, రెవెన్యూ, పురపాలకశాఖ, మున్సిపాలిటీ, హెల్త్, ఎలక్ట్రికల్, ఫైర్ వంటి వివిధ శాఖల అధికారుల సమన్వయంతో అన్నిరకాల ముందస్తు చర్యలు తీసుకున్నట్టు తెలిపారు. దీనిలో భాగంగా గురువారంనాటి ఊరేగింపు కార్యక్రమాలకు ఇద్దరు డీఎస్పీలు, 11మంది సీఐలు, 38 మంది ఎస్ఐలు, 400మంది పోలీసు సిబ్బందితో బందోబస్తు ఏర్పాట్లు చేసినట్టు ప్రకటించారు. అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. ఊరేగింపు జరిగే ప్రాంతాల్లో పది డ్రోన్ కెమెరాలతో ముఖ్యమైన కూడళ్లలో సీసీ కెమెరాల ఏర్పాటు, సోలార్ సీసీ కెమెరాలు, బాడీ ఓన్ కెమెరాలతో నిరంతరం నిఘా ఏర్పాటు చేశామన్నారు. గడియార స్తంభం సెంటర్‌లో కమాండ్ కంట్రోల్ రూము ఏర్పాటుచేసి ఉత్సవ ఊరేగింపులను పర్యవేక్షిస్తామన్నారు. ఏడువీధుల్లో జరిగే ఊరేగింపుల సమయంలో పట్టణంలో ట్రాఫిక్ సమస్యలు ఏర్పడకుండా 80 మంది సిబ్బందితో ఈదరపల్లి, నల్లవంతెన, ఎర్రవంతెన, పేరూరు వై.జంక్షన్ వద్ద ట్రాఫిక్ మళ్లింపు చేశామన్నారు. చెడుపై మంచి విజయమే విజయదశమిపండుగ అని, ఆరోగ్యం, సుఖ సంతోషాలతో విజయదశమి విజయాలు మీ అందరినీ వరించాలి అంటూ ఎస్పీ రాహుల్ మీనా ప్రజలకు పండుగ శుభాకాంక్షలు తెలియచేశారు.

పింఛన్ల పంపిణీ

పి.గన్నవరం,అక్టోబరు1(ఆంధ్రజ్యోతి):లంకలగన్నవరంలో టీడీపీకార్యనిర్వాహక కార్యదర్శి డొక్కా నాథ్‌బాబు, కూటమి నాయకులు పింఛన్లు అందించారు. వాడ్రేవుపల్లి శివారు చినకందాలపాలేనికి వెళ్లేరహదారి వరదలో మునగడంతో స్థానిక నాయకులు, నాటకఅకాడమీ డైరెక్టర్ చెల్లిబోయిన గంగాదేవిసచివాలయ ఉద్యోగులు పింఛన్లు అందించారు.

లంక గ్రామాలకు వరద ఉధృతి

ముమ్మిడివరం, అక్టోబరు1(ఆంధ్రజ్యోతి):భద్రాచలంలో వరద ఉధృతి తగ్గుతున్నా దిగువన ఉన్న మండలంలోని లంక గ్రామాల్లో వరద ఉధృతి ఇంకా కొనసాగుతోంది. మంగళవారం వరదనీరు నిలకడగా కొనసాగినా బుధవారం పెరిగి ఉధృతంగా ప్రవహిస్తుంది. పళ్లవారిపాలెం, గురజాపులంక సీసీ రోడ్డు కూనాలంక మలుపువరదలో మునిగింది.

జీఎస్టీ సంస్కరణలతో ప్రజలకు సూపర్ గిఫ్ట్

- ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు
- జీఎస్టీపై అవగాహన సదస్సులు

ముమ్మిడివరం, అక్టోబరు 1(ఆంధ్రజ్యోతి): ఎన్డీఏ ప్రభుత్వం చరిత్రలో నిలిచిపోయేలా జీఎస్టీ సంస్కరణలు తీసుకువచ్చి పేద మధ్య తరగతి వర్గాల ప్రజలకు సూపర్ గిఫ్ట్‌ను ఇచ్చిందని ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు అన్నారు. ఠాణేలంకలో జీఎస్టీ సంస్కరణలపై బుధవారం నిర్వహించిన డోర్ టూ డోర్ ప్రచార కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. జీఎస్టీ సంస్కరణల ద్వారా వ్యవసాయ యంత్ర పరికరాలపై జీఎస్టీని 12శాతం నుంచి 5శాతానికి తగ్గించి ప్రధానమంత్రి మోదీ రైతులకు పెద్ద ఉపశమనం కలిగించారన్నారు. అనంతరం ముమ్మిడివరం నియోజకవర్గంలో డీఎస్సీలో ఉద్యోగాలు సాధించిన అభ్యర్థులందరినీ పూలమాలలు, దుశ్శాలువాలతో సత్కరించారు. ఈసందర్భంగా ఠాణేలంక దేవిసెంటర్‌కు చెందినఐఅండ్‌పీఆర్ డీఈగా పనిచేస్తోన్న చోడే మల్లికార్జునరావు తన పుట్టినరోజు సందర్భంగా గ్రామంలో 200మంది వితంతువులకు ఎమ్మెల్యే చేతులమీదుగా చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో గుత్తుల సాయి, తాడి నరసింహారావు, గుద్దటి జమ్మి, అర్ధాని శ్రీనివాసరావు, గోదశి పుండరీష్, చిక్కాల అంజిబాబు, గొల్లపల్లి ధర్మారావు, చిక్కం శ్రీను, బొక్కా సత్తిబాబు, దంగేటి శ్రీనివాస్, బద్రి రమాదేవి, కొప్పిశెట్టి సుబ్రహ్మణ్యేశ్వరరావు, ఇసుకపట్ల వెంకటేశ్వరరావు, ఇసుకపట్ల ఈశ్వర్‌కుమార్, గోదశి గణేష్, విత్తనాల అర్జునరావు, కుంచనపల్లి నారాయణ, యిళ్ల ఏడుకొండలు, కడలి నాగేశ్వరరావు, తహశీల్దార్ టి.సుభాష్, ఎంపీడీవో దీక్షితులు, కూటమి నాయకులు తదితరులుపాల్గొన్నారు.



డీఎస్సీలో ఉద్యోగాలు సాధించిన అభ్యర్థులను సత్కరించిన ఎమ్మెల్యే సుబ్బరాజు

ఐ.పోలవరం,(ఆంధ్రజ్యోతి):జీఎస్టీసంస్కరణలు పేదలకు వరమని ఎంపీ హరీష్, ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు, ఎమ్మెల్సీ రాజశేఖర్ అన్నారు. ఎదురులంకలో బుధవారం జీఎస్టీ సంస్కరణలపై వారు ప్రచారం చేశారు. ప్రచార కార్యక్రమాన్ని మంత్రి వాసంశెట్టి సుభాష్ ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీ మంత్రి చిక్కాల రామచంద్రరావు, మాజీ ఎమ్మెల్యే చెల్లి వివేకానంద, నాగిడి నాగేశ్వరరావు, గుత్తుల సాయి, ముదునూరి రామలింగరాజు, కాకర్లపూడి రాజేష్, సాగిరాజు సూరిబాబురాజు, కాకర్లపూడి బుజ్జి, సర్పంచ్ ముదునూరి పద్మకృష్ణార్జునరాజు, సాగి వాసురాజు, ఎంఎస్ఎన్ రాజు, జనిపెల్ల గిరి, లంకలపల్లి మునిరాజు, పెంట రవిప్రసాద్, చిక్కాల శ్రీనివాస్, పేరాబత్తుల వెంకటరమణపాల్గొన్నారు.

బాలయోగికి ఘన నివాళి



మలికిపురం:దిండి బాలయోగి విగ్రహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే దేవ తదితరులు

- ఘనంగా బాలయోగి జయంతి

అమలాపురం రూరల్, అక్టోబరు 1(ఆంధ్రజ్యోతి): బండారులంక గ్రామ పంచాయతీ ఆవరణలో దివంగత లోక్‌సభ స్పీకర్ జీఎంసీ బాలయోగి విగ్రహానికి శ్రీశైలం దేవస్థానం మాజీ ట్రస్టీ చింతా శంకరమూర్తి ఆధ్వర్యంలో పూలమాలలువేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో టీడీపీ ప్రధాన కార్యదర్శి కొండా శ్రీనివాస్, సర్పంచ్ పెనుమాల సునీత, మాజీ ఎంపీటీసీలు చింతపట్ల గంగాసత్యనారాయణ, బండి సుబ్బారావు, మాడా మాధవి, సొసైటీ మాజీ అధ్యక్షుడు పుత్సల వరదరాజులు పాల్గొన్నారు.

అంబాజీపేట, (ఆంధ్రజ్యోతి): స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బాలయోగి విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. సర్పంచ్ నాగాబత్తుల శాంత కుమారి, నాయకులు బొంతు పెదబాబు, శిరిగినీడి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మామిడికుదురు, (ఆంధ్రజ్యోతి): బాలయోగి జయంతిని మామిడికుదురులో బుధవారం ఘనంగా నిర్వహించారు. బాలయోగి చిత్రపటానికి పూలమాలలువేసి ఘననివాళులర్పించారు. కార్యక్రమంలో వాసంశెట్టి వెంకట్రావు, ఉంద్రు శ్రీరామారావు, మెండా వెంకటేశ్వరరావు , కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ముమ్మిడివరం, (ఆంధ్రజ్యోతి): దివంగత స్పీకర్ జీఎంసీ బాలయోగి జయంతిని ముమ్మిడివరంలో కూటమి నాయకులు ఘనంగా నిర్వహించారు. పోలమ్మ చెరువుగట్టున ఉన్న బాలయోగి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. గొలకోటి దొరబాబు పాల్గొన్నారు.

మలికిపురం, (ఆంధ్రజ్యోతి): దిండి వై.జంక్షన్ వద్దనున్న బాలయోగివిగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బాలయోగి చేసిన అభివృద్ధి ఫలాలను ఇప్పటికీ మనం ఆస్వాదిస్తున్నామన్నారు. టీడీపీ రాజోలు ఇన్‌చార్జి గొల్లపల్లి అమూల్య, రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి మంగెన భూదేవి, బందెల పద్మ పాల్గొన్నారు.

పి.గన్నవరం, (ఆంధ్రజ్యోతి): కోనసీమ అభివృద్ధి ప్రధాత స్వర్గీయ జీఎంసీ బాలయోగి అని టీడీపీ నియోజకవర్గ టీడీపీ కోఆర్డినేషన్ కమిటీ కన్వీనర్ నామన రాంబాబు, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డొక్కా నాథ్‌బాబు పేర్కొన్నారు. స్థానిక అక్విడెక్టు వద్ద గల బాలయోగి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సర్పంచ్ బొండాడ నాగమణి, నాటక అకా డమి డైరెక్టర్ చెల్లిబోయిన గంగాదేవి పాల్గొన్నారు.

అయినవిల్లి, (ఆంధ్రజ్యోతి): కె.జగన్నాథపురంలో బాలయోగి చారిటబుల్ సొసైటీ రాష్ట్ర కన్వీనర్ రాయి రాంబాబు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో బాలయోగి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వృద్ధులు, నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు గనిశెట్టి వెంకటేశ్వరరావు(బాబి), ఏఎంసీ చైర్మన్ నల్లా శ్రీనివాసరావు, బొబ్బిలి బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

అల్లవరం, (ఆంధ్రజ్యోతి):బాలయోగి జయంతి బోడసకుర్రు పంచాయతీ వద్ద సర్పంచ్ రొక్కాల విజయలక్ష్మి అధ్యక్షతన జరిగింది. బాలయోగి విగ్రహానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. బీజేపీజిల్లా ఉపాధ్యక్షుడు అడపా శ్రీనివాసరావు, ముత్యాల బాబి, ఎంపీటీసీ దొమ్మేటి శ్రీశాంతిభవానీ, అరవ చంటి, మొయిల గణపతిరావు, రొక్కాల నాగేశ్వరరావు పాల్గొన్నారు.

రాజోలు, (ఆంధ్రజ్యోతి): జీఎంసీ బాలయోగి జయంతిని రాజోలు కాటన్ పార్కులో టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. పార్కులో ఉన్న బాలయోగి విగ్రహానికి టీడీపీ రాజోలు నియోజకవర్గ ఇన్‌చార్జి గొల్లపల్లి అమూల్య, గోదావరి సెంట్రల్ డెల్టా ప్రాజెక్టు చైర్మన్ గుబ్బల శ్రీనివాస్, రాజోలు ఏఎంసీ చైర్మన్ కేతా వెంకటలక్ష్మి, ఎంపీపీ కడలి శ్రీదుర్గలు పూలమాలలువేసి నివాళులర్పించారు.

అమలాపురంలో అభివృద్ధి పనులు ప్రారంభం

అమలాపురం, అక్టోబరు 1(ఆంధ్రజ్యోతి): అమలాపురం పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో ఎంపీ ల్యాడ్స్ నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులను బుధవారం ఘనంగా ప్రారంభించారు. అమలాపురం పట్టణంలోని భూపయ్య అగ్రహారంలో ఎంపీ నిధులతో నిర్మించిన లూయిస్ అంధుల పాఠశాలను కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ప్రారంభించారు. ఎంపీ గంటి హరీష్‌బాలయోగి, ప్రభుత్వ విప్ దాట్ల సుబ్బరాజు, ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు, ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖర్ పాల్గొన్నారు. ఎంపీ ల్యాడ్స్‌తో అమలాపురంలోని జీఎంసీ బాలయోగి స్టేడియంలో నిర్మించిన షటిల్ కోర్టును వీరు ప్రారంభించారు. ఈసందర్భంగా ఎంపీ, ఎమ్మెల్యేలు షటిల్ ఆడారు. టీడీపీ నాయకులు మెట్ల రమణబాబు, అముడా చైర్మన్ అల్లాడ స్వామినాయుడు,వివిధ పార్టీలకు చెందిన నాయకులు షటిల్ బ్యాడ్మింటన్ క్రీడాకారు, మాజీఎమ్మెల్యే చిల్లా జగదీశ్వరి పాల్గొన్నారు.

జీఎంసీ సంస్కరణలతో మరింత మేలు..

ఎన్డీఏ ప్రభుత్వం తీసుకువచ్చి జీఎస్టీ సంస్కరణలతో ప్రజలకు మేలు జరుగుతుందని ప్రజాప్రతినిధులు పేర్కొన్నారు. సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్‌లో భాగంగా అమలాపురంలో నిర్వహించిన ర్యాలీలో ఎంపీ హరీష్, కార్మికమంత్రి వాసంశెట్టి సుభాష్, ప్రభుత్వ విప్ దాట్ల సుబ్బరాజు, ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖరం, వర్తకులు, చాంబర్‌ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు బోనం సత్యవరప్రసాద్, వెంకటేశ్వరస్వామి దేవస్థానం చైర్మన్ కంచిపల్లి అబ్బులు, నల్లా పవన్‌కుమార్, అడబాల సత్యనారాయణ, జనసేన, బీజేపీ నాయకులు ర్యాలీలో పాల్గొన్నారు.

దంపతులకు తీవ్రగాయాలు

అంబాజీపేట, అక్టోబరు 1(ఆంధ్రజ్యోతి): పుల్లేటికుర్రు- ఇరుసుమండ జంక్షన్ వద్ద బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో దంపతులకు తీవ్రగాయాలయ్యాయి. అయినవిల్లి మండలం తొత్తరమూడికి చెందిన కొడమంచిలి లక్ష్మీనారాయణ, భార్య కృష్ణవేణితో కలిసి మోటార్‌సైకిల్‌పై ఇరుసుమండ మీదుగా ఇంటికి వెళ్తున్నండగా అమలాపురం నుంచి విజయవాడ వెళ్తున్న బైపాస్ బస్సు బలంగా ఢీకొట్టింది. కృష్ణవేణి ఎడమకాలు బస్సు కిందపడి నుజ్జునుజ్జయింది. లక్ష్మీనారాయణకు తీవ్రగాయాలయ్యాయి. అమలాపురంలోని ఆసుపత్రికి తరలించారు. ఈఘటనపై పోలీసులు వివరాలు సేకరించారు.

మహిషాసురమర్దినిగా దర్శనం



అంబాజీపేటలో, అమలాపురం శ్రీదేవి మార్కెట్ సెంటర్‌లో, కాట్రేనికోనలో, ముమ్మిడివరం: పళ్లవారిపాలెంలో, మామిడికుదురు: అప్పనపల్లిలో మహిషాసురమర్దిని అవతారంలో కనకదుర్గమ్మ

- కనకదుర్గ ఆలయాల్లో ప్రత్యేక పూజలు

అమలాపురం టౌన్/రూరల్, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): దేవి శరన్నవరాత్రుల్లో భాగంగా అమలాపురం పట్టణ పరిసర గ్రామాల్లో దుర్గమ్మ ఆలయాల్లో బుధవారం ప్రత్యేక పూజలు జరిగాయి. మహర్నవమి పురస్కరించుకుని అమ్మవార్లను మహిషాసురమర్దినిదేవిగా విశేష అలంకారం చేశారు. అమలాపురం హౌసింగ్ బోర్డు కాలనీలోని శ్రీదేవి అమ్మవారు, మెయిన్ రోడ్డులోని శ్రీవాసవికన్యకాపరమేశ్వరి అమ్మవారిని, వేంకటేశ్వరస్వామి దేవస్థానం ప్రాంగణంలో కొలువైఉన్న వైష్ణవి కనకదుర్గమ్మ, ఈదరపల్లి వంతెన వద్ద దుర్గాభవానీ అమ్మవార్లను మహిషాసురమర్దినిదేవిగా అలంకారం చేశారు. హౌసింగ్ బోర్డు కాలనీలో సిద్దిరెడ్డి ముత్యాలరావు పద్మావతి కుమారులు కిరణ్, శ్రీధర్‌లు అమ్మవారిని మహిషాసురమర్దినిగా విశేష అలంకారం జరిపించారు. ఇందుపల్లి బాలభక్త గణపతి సేవా సంఘం ఆధ్వర్యంలోచండీహోమం నిర్వహించారు. రాణి కామేష్, రాణి శేఖర్‌ల ఆచార్య బ్రహ్మత్వంలోమూల సుబ్రహ్మణ్యం-రాజేశ్వరి దంపతులు చండీహోమం నిర్వహించారు. చండీ పారాయణంలో అధికసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

అంబాజీపేట, (ఆంధ్రజ్యోతి): అంబాజీపేట బస్టాండ్ వద్ద ఉన్న శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరీ అమ్మవార్ని మహిషాసురమర్దినిగా అలంకరించారు. అమ్మవార్కి ఆలయ అర్చకుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు, కుంకమ పూజలు నిర్వహించారు. సాయంత్రం ఆలయ ప్రాంగణంలో గణపతి ప్రార్థన, భక్తిగీతాలు,వాసవీప్రార్థ న ఆలపించారు. అంబాజీపేట శ్యామలాంబ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంబాజీపేట పెద్దవీధిలోని శ్రీవిజయభేతాళ స్వామి ఆలయం, పక్షులరావిచెట్టు వద్ద ప్రత్యేకపూజలు నిర్వహించారు. మాచవరం ఇటికాలమ్మ, మహాలక్ష్మి అమ్మవార్ల ఆలయ ప్రాంగణం లో నెలకొల్పిన అమ్మవార్కి మహిళలు కుంకుమ పూజలు నిర్వహించారు. ఇరుసుమండలో ఉన్న విజయకనకదుర్గమ్మ అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ముమ్మిడివరం,(ఆంధ్రజ్యోతి): ముమ్మిడివరం మండలం పళ్లవారిపాలెంలోని విజయదుర్గమ్మ వారు శాకంబరిగా భక్తులకు దర్శనమిచ్చారు. విజయదుర్గమ్మవారిని పలు రకాల కాయగూరలు, పండ్లతో అలంకరించారు. ప్రత్యేక పూజలు జరిపించారు. అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. ముమ్మిడివరం నగర పంచాయతీ పెద్దవంతెన వద్ద గల ఈశ్వరమ్మ, విజయదుర్గమ్మ ఆలయంలో అమ్మవారు మహిషాసురమర్దినిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ కమిటీ సభ్యులు మహిషాసురమర్దినిగా అలంకరించి ప్రత్యేక పూజలు జరిపించారు. ముమ్మిడివరం నగర పంచాయతీ పరిధిలోని శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరి అమ్మవారికి బుధవారం మహిళలు చీర, సారె సమర్పించారు. మహిళలు పలు రకాల పిండి వంటలు, స్వీట్లు, పండ్లు, గాజులు, చీర, జాకెట్లు, పసుపు కుంకుమలతో కూడిన సారెను మహిళలు ముమ్మిడివరం పురవీధుల్లో ఊరేగింపుగా తీసుకువచ్చి అమ్మవారికి సమర్పించి ప్రత్యేక పూజలు జరిపించారు. చినకొత్తలంకలోని శ్రీపట్టాభిరామ స్వామి ఆలయంలో విజయదుర్గమ్మవారు మహిషాసురమర్దినిగా భక్తులకు దర్శనమిచ్చారు.

మామిడికుదురు, (ఆంధ్రజ్యోతి): అప్పనపల్లి బాలబాలాజీ సన్నిధిలోని అమ్మవారు బుధవారం మహాలక్ష్మి అలంకారంలో, పెదపట్నంలంకలో అమ్మవారు మహిషాపురమర్దినిగా భక్తులకు దర్శనమిచ్చారు. మామిడికుదురులోని విజయదుర్గమ్మకు పారిజాత పుష్పాలతో విశేషార్చన నిర్వహించారు. మగటపల్లి గాయత్రీ త్రిశక్తి పీఠంలో ప్రత్యేక పూజలు జరిగాయి. పాశర్లపూడి బాడవలోని కనకదుర్గమ్మ ఆలయాన్ని వరద ముంచెత్తినా భక్తులు వరదనీటిలోనే వెళ్లి అమ్మవారిని దర్శించుకుని కుమారిపూజ, సువాసిని పూజ, శమీపూజ, గోపూజ, ప్రత్యేక కుంకుమ పూజలు నిర్వహించారు. పలు గ్రామాల్లో ప్రత్యేక పూజలు జరిగాయి. ఆయా కార్యక్రమాల్లో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

అంతర్వేది, (ఆంధ్రజ్యోతి): అంతర్వేది సైకిల్ షాపు సెంటర్‌లో వెలసి ఉన్న శ్రీకనకదుర్గమ్మవారి గ్రామోత్సవం వైభవంగా జరిగింది. ధూప, దీప, నైవేద్యాల అనంతరం అమ్మవారినిగుర్రాల రథంపై గ్రామమంతా ఊరేగింపుగా గ్రామోత్సవం జరిపారు. తణుకు సూర్య ఈవెంట్స్, బుట్ట బొమ్మలు, శక్తివేషాలు, కేరళవాయిద్యాలనడుమ తీన్మార్ డ్యాన్సులతో వైభవంగా నిర్వహించారు.

యానాం, (ఆంధ్రజ్యోతి): యానాం శివారు గిరియంపేట రోడ్డులోని పాలకనకదుర్గమ్మ ఆలయంలో అమ్మవారు మహిషాసురమర్దినిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ అర్చకులు కామేశ్వరశర్మ నేతృత్వంలో అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి విశేషహారతులు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. త్యాగరాజవీధిలోని లలితాదేవి ఆలయంలో, గోపాల్‌నగర్‌లోని శారదాదేవి ఆలయంలో, శివాలయ ప్రాంగణంలోని కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయాల్లో అమ్మవార్లు మహిషాసురమర్దినిగా దర్శనమిచ్చారు. ఈసందర్భంగా పలు ఆలయాల్లో నిర్వహించిన పూజల్లో ప్రభుత్వ ఢిల్లీ ప్రత్యేకప్రతినిధి మల్లాడి కృష్ణారావు పాల్గొన్నారు.

కాట్రేనికోన, (ఆంధ్రజ్యోతి): కాట్రేనికోన గ్రామదేవత మావుళ్ళమ్మ బుధవారం మహిషాసురమర్దినిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఆణివిళ్ళ ఫణికాంత్‌శాస్త్రి ఆధ్వర్యంలో పూజలు జరిగాయి. కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు ఆణివిళ్ళ సాయిబాబా, గ్రంధి నారాయణమూర్తి, గ్రంధి రాంప్రసాద్, గ్రంధి నానాజీ, సంసాని వరప్రసాద్, యల్లమిల్లి రమేష్, సుంకర పవిత్ర, చెరుకు కృష్ణ, చెరుకు బాపిరాజు, గ్రంధి శ్రీను, తాతపూడి గోపి, పలువురు మహిళలు పాల్గొన్నారు.

పేదలకు పింఛన్లు భరోసా

రాజోలు, అక్టోబరు 1(ఆంధ్రజ్యోతి): పొన్నమండలో పెన్షన్‌దారులకు గోదావరి సెంట్రల్ డెల్టా ప్రాజెక్టు చైర్మన్ గుబ్బల శ్రీనివాస్, తాటిపాకలో టీడీపీ రాజోలు ఇన్‌చార్జి గొల్లపల్లి అమూల్య, ఏఎంసీ చైర్మన్ కేతా వెంకటలక్ష్మి బుధవారం లబ్ధిదారులకు పెన్షన్లు పంపిణీ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి అధికారంలోకి వచ్చాక ప్రజా సంక్షేమానికి ప్రాధాన్యం లభిస్తుందన్నారు. ఎంపీపీ కడలి శ్రీదుర్గ, సర్పంచ్ కోటిపల్లి రత్నమాల, ఎంపీటీసీ మోకా ఉష, దాకే ఏడుకొండలు, కడలి మోహన్, కడలి వెంకటరమణ, మామిడిశెట్టి నాగరాజు, పిల్లి శ్రీరామమూర్తి, నల్లా పరంకుశరావు, కట్టా సూరిబాబు, చిట్టూరి సంతోష్ పాల్గొన్నారు.

అన్నదాన సత్రానికి ఎమ్మెల్యే శంకుస్థాపన

అమలాపురం, అక్టోబరు 30(ఆంధ్రజ్యోతి): అమలాపురంలోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో బుధవారం అన్నదాన సత్రం వెలుపల షెడ్డు నిర్మాణం, అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు బుధవారం శంకుస్థాపన చేశారు. తొలుత ఆనందరావును ఆలయ మర్యాదలతో ఆలయ కమిటీ చైర్మన్ కంచిపల్లి అబ్బులు ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికి స్వామివారిని దర్శించుకుని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం జరిగిన అన్నదాన సత్రానికి ఎమ్మెల్యే ఆనందరావు శంకుస్థాపన చేశారు. టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు, అముడా చైర్మన్ అల్లాడ స్వామినాయుడు, దాత రేపాక సత్యనారాయణమూర్తి, దేవస్థానం చైర్మన్ కంచిపల్లి అబ్బులు, పాలకవర్గ సభ్యులు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

వరదపై అప్రమత్తంగా ఉండాలి: కలెక్టర్

అయినవిల్లి, అక్టోబరు 1(ఆంధ్రజ్యోతి): గోదావరికి వరద పెరుగుతున్న దృష్ట్యా అన్నిశాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్ అధికారులను ఆదేశించారు. బుధవారం అయినవిల్లిలంక కాజ్‌వే వద్ద వరద పరిస్థితిని ఆయన పరిశీలించారు. పడవలపై ప్రయాణించే వారు లైఫ్ జాకెట్లు విధిగా ధరించాలని సూచించారు. వరద ముంపునకు గురయ్యే ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడానికి తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. అవసరమైన రెస్క్యూ, సహాయక బృందాలను సిద్ధంగా ఉంచాలన్నారు. కార్యక్రమంలో కొత్తపేట ఆర్డీవో శ్రీకర్, తహశీల్దార్ సీహెచ్ విద్యాపతి, ఎంపీడీవో వాణిబెహరా పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక భావంతో మెలగాలి

అల్లవరం, అక్టోబరు 30(ఆంధ్రజ్యోతి): ప్రతీ ఒక్కరూ ఆధ్యాత్మిక భావాలతో, సేవా దృక్పథంతో మెలగాలని కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. మొల్లేటివారిపాలెం, కొమరగిరిపట్నం దేవిసెంటర్లలో విజయకనకదుర్గమ్మను మంత్రి దర్శించుకున్నారు. భవానీ మాలలో ఉన్న మంత్రి సుభాష్‌ను ఘనంగా సన్మానించారు. చొల్లంగి వెంకటరమణ, బొక్కా నాగశివప్రసాద్, కుడుపూడి సామ్రాట్ తదితరులు పాల్గొన్నారు. అల్లవరం విజయకనకదుర్గ ఆలయంలో బండిగుప్తాపు మల్లేశ్వరరావు దంపతులు కర్తలుగా, మంగళంపల్లి పాండురంగ విఠల్ బ్రహ్మత్వాన దుర్గాచండీ హోమం జరిగింది. గోడితిప్ప, కొమరగిరిపట్నం, బెండమూర్లంక, బోడసకుర్రు, అల్లవరం, కోడూరుపాడు, డి.రావులపాలెం, యెంట్రుకోన, దేవగుప్తం, గోడిలంక తదితర గ్రామాల్లో కనకదుర్గమ్మవారికి కుంకుమ పూజలు నిర్వహించారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేయూతనివ్వాలి

● రీజెన్సీ చైర్మన్ జీఎన్ నాయుడు

యానాం, అక్టోబరు 1(ఆంధ్రజ్యోతి):యానాంలో రీజెన్సీ పునరుద్ధరణ కోసం యాజామాన్యం రూ.25కోట్లు వెచ్చించిందని, సహజవాయువు సరఫరా క్లియరెన్స్ రాకపోవడంతో రీజెన్సీ తెరిచే పరిస్థితిలేదని, ఇందుకు పుదుచ్చేరి, కేంద్ర ప్రభుత్వాలు చేయుతనివ్వాలని రీజెన్సీ పరిశ్రమ వ్యవస్థాపక చైర్మన్ డాక్టర్ జీఎన్ నాయుడు కోరారు. బుధవారం సాయంత్రం దరియాలతిప్పలోని రీజెన్సీ విశ్రాంతిభవనంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. పుదుచ్చేరి, ఆంధ్ర ఎంపీలతో కలిసి అక్టోబరు 15లోగా ఢిల్లీ స్థాయి పోరాటం తప్పదన్నారు. పుదుచ్చేరి, ఆంధ్రా ప్రభుత్వాల సహకారంతో ఎంపీల బృందంతో ప్రధాన



ఆర్‌ఏతో సమావేశమైన జీఎన్ నాయుడు, పాల్గొన్న ఎమ్మెల్యే గొల్లపల్లి, ఎంపీ బోస్

మంత్రి నరేంద్రమోదీని కలిసి రీజెన్సీ గురించి వివరిస్తామన్నారు. రీజెన్సీ పునరుద్ధరణ ద్వారానే యానానికి పూర్వవైభవం సాధ్యమని, దీనికోసం ఎంతటి స్థాయికైనా వెళ్లడానికి ప్రజలు సిద్ధపడాలన్నారు. కార్మికుల కోసం రూ.కోట్లు వెచ్చించి 25ఎకరాల్లో 665 మం దికి ఇళ్ల స్థలాలు సర్వం సిద్ధం చేశామని, కార్మికులుముందుకు రావాలని నాయుడు కోరారు. రీజెన్సీకి సహజ వాయువు కోసం ఎన్ని కోట్ల రూపాయలైనా ఖర్చు చేయడానికి సిద్ధంగా ఉన్నామని, కేంద్రం పెట్రోలియం మంత్రిత్వ శాఖ ముందుకు రావాలని నాయుడు కోరారు. కేంద్రంపై ఒత్తిడి పెంచేందుకు సీఎంల సహకారం కోరామని, అందరి సహకారంతో రీజెన్సీ పునఃప్రారంభానికి దశలవారి కార్యాచరణ ఒక కొలిక్కి రాగలదనే ఆశాభావాన్ని నాయుడు వ్యక్తం చేశారు. ఈనేప థ్యంలో రీజెన్సీ, కార్మికులకు సంబంధించిన అంశాలపై యానాం పరిపాలనాధికారితో సమావేశమైనట్టు తెలిపారు. ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్‌అశోక్, రాజ్యసభ సభ్యుడు పిల్లి సుభాస్ చంద్రబోస్, కార్మికుల ప్రతినిధి, న్యాయవాది భీమ్‌రావ్ పాల్గొన్నారు.

చెరువులో తేలిన చేపలు



పంచాయతీ చెరువులో తేలిపోయిన చేపలు

మామిడికుదురు, అక్టోబరు 1(ఆంధ్రజ్యోతి): పాశర్లపూడిలంకలోని పంచాయతీకి చెందిన చెరువులో చేపలు చనిపోయి పైకి తేలడంతో స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నాలుగు రోజుల నుంచి చేపలు చనిపోయి చెరువులో పైకి తేలుతున్నట్టు స్థానికులు పేర్కొంటున్నారు. చనిపోయిన చేపలు కుళ్లిపోవడంతో తీవ్ర దుర్వాసన వస్తుందని వారు పేర్కొంటున్నారు. ఇదే పరిస్థితి కొనసాగితే అంటు వ్యాధులు ప్రబలే ఆస్కారం ఉందని, సమస్య పరిష్కరించాలంటూ స్థానికులు కోరుతున్నారు. దీనిపై పంచాయతీ కార్యదర్శి డి.సురేష్‌ను వివరణ కోరగా పంచాయతీ చెరువు కోర్టు వివాదంలో ఉందని, అందువల్ల చెరువులో చేపలు పట్టడం లేదని తెలిపారు. చెరువులో నీరు కలుషితం కావడం వల్ల చేపలు చనిపోయి ఉండవచ్చని, సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తామని తెలిపారు.

పేదల సామాజిక భద్రతకు పింఛన్లు భరోసా



బండారులంకలో పెన్షన్లు పంపిణీ చేస్తున్న కలెక్టర్ మహేష్‌కుమార్

అమలాపురం రూరల్, అక్టోబరు 30(ఆంధ్రజ్యోతి): పేదల సామాజిక భద్రతకు భరోసాగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు నిలుస్తున్నాయని కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్ పేర్కొన్నారు. బుధవారం బండారులంకలో సామాజిక భద్రత పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు, దివ్యాంగులకు, బలహీనవర్గాల వారికి నెలవారీగా పెన్షన్లను ప్రభుత్వం అందిస్తుందన్నారు. నిర్దేశిత సమయంలో ఇంటి వద్దే పెన్షన్లు అందించే విధంగా చర్యలు చేపట్టామన్నారు. లబ్ధిదారులు ఇతరులపై ఆధారపడకుండా స్వతంత్రంగా జీవించేందుకు ఆర్థిక భరోసాను ఇచ్చేందుకు ప్రభుత్వం పెన్షన్లు పంపిణీ చేస్తుందన్నారు. కార్యక్రమంలో డీఆర్డీఏ పీడీ సాయినాథ్‌జైచంద్రగాంధీ, సర్పంచ్ పెనుమాల సునీత, శ్రీశైలం దేవస్థానం మాజీ ట్రస్టీ చింతా శంకరమూర్తి, మాజీ ఎంపీటీసీ మాడా మాధవి, కార్యదర్శి కోరుమిల్లి శ్రీనివాస్, పెనుమాల ఏడుకొండలు, కాశిన బాబి, కొండా సత్యనారాయణరాజు పాల్గొన్నారు.

అభివృద్ధి ప్రదాత బాలయోగి



మాట్లాడుతున్న మంత్రి సుభాష్

ఐ.పోలవరం, అక్టోబరు1(ఆంధ్రజ్యోతి): బాలయోగి అభివృద్ధి ప్రదాత అని మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. బుధవారం పాతయింజరంలో దివంగత లోక్‌సభ స్పీకర్ బాలయోగి జయంతి సందర్భంగా మంత్రితో పాటు ఎంపీ హరీష్, ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు, ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖర్ బాలయోగి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మాజీ మంత్రి చిక్కాల రామచంద్రరావు, మాజీ ఎమ్మెల్యే చెల్లి వివేకానంద, ఏఎంసీ చైర్మన్ ఓగూరి భాగ్యశ్రీ, నాగిడి నాగేశ్వరరావు, గుత్తుల సాయి, సాగిరాజు సూరిబాబురాజు, కాకర్లపూడి రాజేష్, ముదునూరి రామలింగరాజు, గుద్దటి జమ్మి, గొలకోటి దొరబాబు, పొద్దోకు బాలు, తాడి నరసింహారావు, చెల్లి అశోక్, లంకలపల్లి మునిరాజు, సాగి వాసురాజు, ఎంఎస్ఎన్ రాజు, పెంట రవిప్రసాద్, చిక్కాల శ్రీనివాస్, సాకా సీతాదేవి, ధూళిపూడి బాబి, కాకర్లపూడి బుజ్జి, చిలుకూరి సుబ్బరాజు, గాదిరాజు విశ్వనాధరాజు, ఇందుకూరి కేశవరామరాజు పాల్గొన్నారు.


నమో వేంకటేశాయ!



వర్చువల్‌గా న్యూఢిల్లీ నుంచి విమాన సర్వీసును ప్రారంభిస్తున్న కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు, ఎంపీ పురందేశ్వరి

- రాజమండ్రి- తిరుపతి మధ్య విమాన సర్వీసు ప్రారంభం
- వర్చువల్ ద్వారా న్యూఢిల్లీ నుంచి ప్రారంభించిన కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు, ఎంపీ దగ్గుపాటి పురందేశ్వరి
- మధురపూడిలో జెండా ఊపి తొలి సర్వీస్ ప్రారంభించిన మంత్రి దుర్గేష్
- తొలి మూడునెలలపాటు టిక్కెట్ ధర రూ.1999, రూ.4000

కోరుకొండ, అక్టోబరు 1(ఆంధ్రజ్యోతి): రాజమండ్రి-తిరుపతి మధ్య నూతన విమాన సర్వీసును బుధవారం ఢిల్లీనుంచి కేంద్ర పౌర విమానయానశాఖ మంత్రి కింజారపు రామ్మోహన్ నాయుడు, రాజమండ్రి ఎంపీ దగ్గుపాటి పురందేశ్వరి వర్చువల్‌గా ప్రారంభించారు. అలయన్స్ ఎయిర్ సంస్థ ఆధ్వర్యంలో వారానికి మూడు రోజులు(మంగళ, గురు, శని వారాలు) రాజమండ్రి నుంచి తిరుపతి మధ్య ఈ విమాన సర్వీసులు నడవనున్నాయి.ఉదయం 7.40గంటలకు తిరుపతిలో బయలుదేరి 9.25గంటలకు రాజమండ్రి చేరుకుని, ఉదయం 9.50 గంటలకు రాజమండ్రిలో బయలుదేరి ఉదయం 11.20 గంటలకు తిరుపతి చేరుకుంటుంది. ఈ విమాన సర్వీసు ప్రారంభంతో రాజమండ్రి-తిరుపతి మధ్య ప్రయాణ సమయం గణనీయంగా తగ్గనుంది. ఢిల్లీనుంచి వర్చువల్‌గా ప్రారంభించిన ఈ కార్యక్రమంలో రాజమండ్రి ఎయిర్పోర్ట్ నుంచి రాష్ట్ర పర్యాటకశాఖ మంత్రి కందుల దుర్గేష్, రాజమండ్రి రూరల్, అర్బన్, రాజానగరం, అనపర్తి ఎమ్మెల్యేలు గోరంట్ల బుచ్చయ్య చౌదరి, ఆదిరెడ్డి శ్రీనివాస్, బత్తుల బలరామకృష్ణ, నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, ఎమ్మెల్సీ సోము వీర్రాజు, రుడా చైర్మన్ బొడ్డు వెంకట రమణ చౌదరి, ఎయిర్‌పోర్టు డైరెక్టర్ కేఎన్ శ్రీకాంత్, అలయన్స్ ఎయిర్ వైమానిక సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు. తొలుత కేంద్ర పౌర విమానయానశాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడుతూ నవరాత్రుల సందర్భంగా రాజమండ్రి నుంచి తిరుపతికి విమాన సర్వీసు ప్రారంభించడం ఆనందంగా ఉందని, ఇది రాజమండ్రివాసులకు ఓ మంచి కానుకని అన్నారు. రాజమండ్రి విమానాశ్రయ అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపట్టామన్నారు. ఢిల్లీ, ముంబైకి కూడా విమాన సర్వీసులు గతంలోనే ప్రారంభించడం జరిగిందన్నారు. ఇప్పుడు అవి దేశంలోనే అత్యధిక డిమాండ్ ఉన్న ఎయిర్ సర్వీసులుగా నిలిచాయన్నారు. ఉభయగోదావరి జిల్లా వాసులందరికీ సాంస్కృతిక రాజధాని రాజమండ్రినుంచి ఆధ్యాత్మిక రాజధాని తిరుపతికి విమాన సర్వీసు ప్రారంభించడం ఒక కానుకగా ఆయన అభివర్ణించారు. రాజమండ్రినుంచి తిరుపతికి విమాన టికెట్లు మొదలు పెట్టగానే వెంటనే టికెట్లు అన్నీ బుక్ అయిపోయాయి. డిమాండ్ ఉన్న మార్గాల్లో టికెట్లు రేట్లు పెరిగే అవకాశం ఉన్న నేపథ్యంలో రాజమండ్రి నుంచి తిరుపతి వరకు నడిచే విమాన సర్వీసులో మూడు నెలల పాటు మొదటి 35 సీట్లు రూ.1999, తర్వాత 35 సీట్లు రూ.4000కు అందించడం జరుగుతుందన్నారు. రాజమండ్రి ఎయిర్పోర్టులో 2వ టెర్మినల్ కూడా నూతనంగా నిర్మిస్తున్నాం. పనులు చురుగ్గా సాగుతున్నాయని త్వరలోనే అందుబాటులోకి తీసుకుని రావడం జరుగుతుందని పేర్కొన్నారు. రాజమండ్రి నుంచి షిరిడి, గోవా, అహ్మదాబాద్, వారణాసి, ఇతర ప్రాంతాలకు కూడా ఎయిర్‌సర్వీసులు ప్రారంభించాలని ప్రజాప్రతినిధులు, ప్రజలు కోరుకుంటున్న నేపథ్యంలో వాటిని కూడా ప్రారంభించడానికి ప్రయత్నం చేస్తామని హామీ ఇచ్చారు. బెంగళూరుకు ఇప్పటికే ఒక ఎయిర్ సర్వీసు నడుస్తోందనీ, వీటికి అదనంగా వేరొక సర్వీస్‌ని కూడా ఏర్పాటు చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నామని తెలిపారు. గోదావరి పుష్కరాలు రానున్న నేపథ్యంలో రాజమండ్రిని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నామన్నారు. రాజమండ్రి ఎంపీ దగ్గుపాటి పురందేశ్వరి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడుతూ రాజమండ్రి, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రజలు ఎప్పటి నుంచో తిరుపతికి ఒక విమాన సర్వీసు ఉండాలని కోరుకున్నారనీ, వారి కోరిక మేరకు తిరుపతికి విమాన సర్వీసు ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. రాజమండ్రి నుంచి తిరుపతికి వెళ్లడానికి ప్రజలు ఇబ్బంది పడుతున్నారని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు దృష్టికి తీసుకురాగానే రెండు, మూడు నెలలు గడువు ఇవ్వండి అని అడిగి అలయన్స్ సంస్థతో మాట్లాడి ఈరోజు విమాన సర్వీసును ఏర్పాటు చేశారన్నారు.



రాజమండ్రి-తిరుపతి మధ్య నూతన విమాన సర్వీసు తొలి బోర్డింగ్ పాస్‌ను ఆవిష్కరిస్తున్న మంత్రి కందుల దుర్గేష్, ఎమ్మెల్యేలు గోరంట్ల, బత్తుల, ఆదిరెడ్డి, నలమిల్లి, ఎమ్మెల్సీ సోము

ఎయిర్‌పోర్టులో ఘనంగా..

రాజమండ్రి ఎయిర్‌పోర్టులో తిరుపతి విమాన సర్వీసు ప్రారంభోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఈ ఫ్లైట్‌పై వాటర్ క్యాన్ ఆన్ చేసి స్వాగతం పలికారు. బోర్డింగ్ పాస్‌ను ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర పర్యాటక, సాంస్కృతికశాఖ మంత్రి కందుల దుర్గేష్, ఎమ్మెల్యేలు లాంఛనంగా అందజేసి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ మాట్లాడుతూ రాజమండ్రినుంచి తిరుపతికి విమాన సర్వీసును రాజమండ్రి ప్రాంత వాసుల చిరకాల కోరిక అని పేర్కొన్నారు. ఆ కోరికను కార్యరూపం దాల్చేలా చేసిన కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు, రాజమండ్రి ఎంపీ పురందేశ్వరికి ధన్యవాదాలు తెలిపారు. రాజమండ్రి నుంచి ఎయిర్ కనెక్టివిటీ పెరుగుదలకు కృషి చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్‌కల్యాణ్, దేశవ్యాప్తంగా విమాన సర్వీసుల ద్వారా వివిధ రాష్ట్రాలకు అనుసంధానిస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ధన్యవాదాలు తెలిపారు. రాజమండ్రి నుంచి షిరిడి, గోవా, అహ్మదాబాద్, వారణాసి, కొచ్చిన్‌లకు కూడా విమాన సర్వీసులు ప్రారంభించాలని ఎమ్మెల్సీ సోము వీర్రాజు, ఎమ్మెల్యేలు బుచ్చయ్యచౌదరి, ఆదిరెడ్డి శ్రీనివాస్, బత్తుల బలరామకృష్ణ, నల్లమిల్లి రామకృష్ణారెడ్డి తదితరులు కోరారు. అనంతరం రాజమండ్రి నుంచి తిరుపతికి పూర్తి ఆక్యుపెన్సీతో బయలుదేరిన విమాన సర్వీసును జెండా ఊపి మంత్రి కందుల దుర్గేష్, ఇతర ప్రజాప్రతినిధులు ప్రారంభించారు.

జీఎస్టీ 2.0 తగ్గింపుతో
అన్ని వర్గాలకు మేలు

(ఏడోపేజీ తరువాయి..) తద్వారా కుటుంబంలో నెలకు రూ.6వేల వరకూ లబ్ధి పొందుతుందన్నారు. జీఎస్టీ 2.0 సంస్కరణల ఫలాలను సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్ ప్రచార అగాహన కార్యక్రమాలు పక్కాగా నిర్వహించేలా దిశానిర్దేశం చేశారు. డిజిటల్, ప్రింట్ మీడియా ద్వారా ప్రచారం సెప్టెంబరు 30 నుంచి అక్టోబరు 6 వరకూ రైతుసేవాకేంద్రాలు, ట్రాక్టర్ షో, విడిభాగాలు, సూక్ష్మపోషకాల ఎరువులు ద్వారా వ్యవసాయ రంగ ప్రయోజనాలు వివరించాలన్నారు. విద్యాసంస్థల్లో వకృత్వ పోటీల ద్వారా అవగాహన కల్పించాలన్నారు. అక్టోబరు 14-18 అభివృద్ధి, సంపద సృష్టిలో కొత్త జీఎస్టీ వల్ల వచ్చిన లాభాలు ప్రజలకు వివరించాలన్నారు. అక్టోబరు 19న దీపావళి సందర్భంగా జిల్లావ్యాప్తంగా ప్రజాఉత్సవాలు నిర్వహించాలన్నారు. కమర్షియల్ ట్యాక్స్‌డిప్యూటీ కమిషనరు జిల్లా జీఎస్టీ ప్రయోజనాల కల్పన నోడల్ అధికారి రవికాంత్ వివరించారు. ఆర్డీవో పి.శ్రీకర్, జిల్లాఉద్యానశాఖాధికారి బీవీ రమణ, జిల్లా వ్యవసాయాధికారి బోసుబాబు, డీఆర్‌డీఏ పీడీ జయచంద్రగాంధీ, రాష్ట్ర నీటిపారుదలశాఖ డైరెక్టర్ శిరిగినీడి వెంకటేశ్వరరావు,శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ బొంతు పెదబాబు, సర్పంచ్ నాగాబత్తుల శాంతకుమారి, జడ్పీటీసీ బూడిద వరలక్ష్మి, సొసైటీ చైర్మన్ అరిగెల సూరిబాబు, ఎంపీడీవో మమత, తహశీల్దారు చినబాబు పాల్గొన్నారు.

కోనసీమలో ఏ అభివృద్ధి పని చూసినా..
బాలయోగే గుర్తొస్తారు: ప్రజాప్రతినిధులు

- ఘనంగా బాలయోగి జయంతి
- అమలాపురంలో మంత్రి సుభాష్, ఎంపీ హరీష్, ఎమ్మెల్యేల నివాళులు

అమలాపురం, అక్టోబరు 1(ఆంధ్రజ్యోతి): దివంగత లోక్‌సభ స్పీకర్ జీఎంసీ బాలయోగి జయంతి వేడుకలు జిల్లావ్యాప్తంగా బుధవారం ఘనంగా జరిగాయి. టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి నేతలు ఆయన విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. లోక్‌సభలో టీడీపీ విప్, ఎంపీ హరీష్‌మా ధుర్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. తొలుత అమలాపురంలోని తమ నివాసగృహంలో పూజా కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం బాలయోగి స్వగ్రామమైన ఎదుర్లంకలో బాలయోగి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి జయంతి వేడుకలు ప్రారంభించారు. అనంతరం వివిధ ప్రాంతాల్లో ఉన్న విగ్రహాలకు పూలమాలలు వేసిన తర్వాత అమలాపురంలోని నల్లవంతెన వద్దనున్న జీఎంసీ బాలయోగి ఘాట్‌కు చేరుకుని జిల్లా టీడీపీ సహా వివిధ పార్టీల నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు.రాష్ట్ర కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, ప్రభుత్వ విప్ దాట్ల సుబ్బరాజు, అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు, బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ రెడ్డి అనంతకుమారి, శాసనమండలి మాజీ డిప్యూటీ స్పీకర్ రెడ్డి సుబ్రహ్మణ్యం, ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖరం, టీడీపీ రాష్ట్ర నాయకులు మెట్ల రమణబాబు, అముడా చైర్మన్ అల్లాడ స్వామినాయుడు, బీజేపీ జిల్లా అధ్యక్షుడు అడబాల సత్యనారాయణ, రాష్ట్ర అధికార ప్రతినిధి నల్లా పవన్‌కుమార్, డీసీఎంఎస్ చైర్మన్ పెచ్చెట్టి చంద్రమౌళి, రైతువిభాగంఅధ్యక్షుడు మట్టా మహలక్ష్మిప్రభాకర్‌తోపాటు భారీసంఖ్యలో టీడీపీ నాయకులు నివాళులర్పించారు. మాజీ ఎమ్మెల్యే చిల్లా జగదీశ్వరి, మహిళా అధ్యక్షురాలు పెచ్చెట్టి విజయలక్ష్మి, మార్కెట్ కమిటీ చైర్మన్‌అధికారి జయవెంకటలక్ష్మి తదితరులు బాలయోగి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్, ఎంపీ హరీష్, ఎమ్మెల్యే ఆనందరావు మాట్లాడుతూ కోనసీమ సర్వతోముఖాభివృద్ధికి దివంగత నేత బాలయోగి చేసిన సేవలు చిరస్మరణీయమని, ఈప్రాంతంలో అభివృద్ధి చూస్తే నాటి బాలయోగి చేసిన అభివృద్ధే గుర్తుకు వస్తుందన్నారు.



బాలయోగి ఘాట్‌లో నివాళులర్పిస్తున్న మంత్రి సుభాష్, ఎంపీ హరీష్, ఎమ్మెల్యేలు ఆనందరావు, సుబ్బరాజు, ఎమ్మెల్సీ రాజశేఖరం

ఆర్టీవో కార్యాలయం వద్ద నివాళులు

అమలాపురంలోని జిల్లా రవాణాశాఖ కార్యాలయంవద్ద బాలయోగి జయంతి సందర్భంగా ఘనంగా నివాళులర్పించారు. ఆర్టీవో దేవిశెట్టిశ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మంత్రి వాసంశెట్టి సుభాష్, ఎంపీ గంటి హరీష్‌బాలయోగి, ఎమ్మెల్యేలు అయితాబత్తుల ఆనందరావు, దాట్లసుబ్బరాజు, ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖరం, మెట్ల రమణబాబు, అల్లాడ స్వామినాయుడు పాల్గొన్నారు.



రవాణాశాఖ కార్యాలయంలో నివాళులర్పిస్తున్న మంత్రి, ఎంపీ, ఎమ్మెల్యేలు

జయజయ హే... మహిషాసురమర్దిని

• అమ్మవారి ఆలయాల్లో కుంకుమ పూజలు, అభిషేకాలు • వివిధ రూపాల్లో దర్శనమిచ్చిన అమ్మవార్లు • భక్తుల నామస్మరణతో మార్మోగిన ఆలయాలు



ప్రత్యేక అలంకరణలో రాయవరం మండలం వెదురుపాకలోని విజయదుర్గ అమ్మవారు



ఆలమూరు గ్రామదేవత మహిషాసుర మర్దినిగా అలంకరించిన దృశ్యం



ఆత్రేయపురం మండలం ఉచ్చిలిలో మహిషాసురమర్దినిగా దర్శనమిచ్చిన దృశ్యం



రావులపాలెం మండలం ఈతకోటలో ప్రత్యేక అలంకరణలో ఉన్న కనకదుర్గమ్మ

రాయవరం, అక్టోబరు 1(ఆంధ్రజ్యోతి): దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని బుధవారం రాయవరం మండలం వెదురుపాక విజయదుర్గ అమ్మవారు మహిషాసురమర్దిని అవతారంలో పూజలు అందుకుంది. పీఠం వేద పండితుల ఆధ్వర్యంలో వేకువజాము నుంచే అమ్మవారికి పంచద్రవ్యాలతో అభిషేకాలు, అర్చనలు జరిపారు. ఈసందర్భంగా అమ్మవారికి భక్తులతో దుర్గా అష్టోత్తర, సహస్రనామాలు, దేవీ శక్తిమాల, దుర్గా ద్వాత్రింశ నామావళి, లక్ష్మీ, సరస్వతి అష్టోత్తరాలతో కుంకుమ పూజలు జరిపారు. తొలుత వినాయకపూజ, నవగ్రహ అర్చనలు, భవానీశంకర అష్టలింగేశ్వరస్వామికి ఏకవార రుద్రాభిషేకం జరిపారు. ఈసందర్భంగా లలితా, విష్ణు, సామూహిక పారాయణలు, సువాసినిలతో పూజలు, అమ్మవారికి నీరాజన మంత్ర పుష్పాలు నిర్వహించారు. ఈసందర్భంగా పీఠాధిపతి గాడ్ ఆధ్యాత్మిక ప్రసంగం చేశారు. పీఠంలో ఆధ్యాత్మికవేత్త కడిమెళ్ల వరప్రసాద్ ప్రసంగం ఆకట్టుకుంది. కార్యక్రమంలో పీఠం అడ్మినిస్ట్రేటర్ వీవీ బాపిరాజు, పీఆర్వో బాబి, విజయదుర్గ సేవా సమితి ప్రతినిధులు గాదే భాస్కరనారాయణ, సత్యవెంకట కామేశ్వరి, బుజ్జి, బలిజేపల్లి రమ, పెదపాటి సత్యకనకదుర్గ, పలువురు భక్తులు పాల్గొన్నారు.

భక్తి శ్రద్ధలతో మహానవమి పూజలు

ఆలమూరు (ఆంధ్రజ్యోతి): దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బుధవారం మహానవమి సందర్భంగా అమ్మవార్లను మహిషాసురమర్దినిగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలమూరు గ్రామదేవత రావులమ్మ అమ్మవారిని మహిషాసురమర్దినిగా అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. మండలంలోని చింతలూరు, పెదపళ్ల, పినపళ్ల, సంధిపూడి, సూర్యారావుపేట, గుమ్మిలేరు, మోదుకూరు, నర్సిపూడి, చొప్పెల్ల, నవాబుపేట, పెనికేరు, కలవచర్ల, ఆలమూరు, జొన్నాడ, మూలస్థానం, చెముడులంక, బడుగువానిలంక, మడికి గ్రామాల్లో అమ్మవార్లను మహిషాసురమర్దినిగా అలంకరించి పూజలు చేశారు.

మహిషాసురమర్దినిగా దర్శనం

ఆత్రేయపురం, (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఆయా గ్రామాల్లో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అమ్మవార్ల ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ఆయా ఆలయాల్లో మహిళలు కుంకుమ పూజలు చేశారు. ఉచ్చిలి కాలువ రేవులో ఉన్న విజయదుర్గమ్మ అమ్మవారు మహిషాసురమర్ధినిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఆయా ఆలయాల్లో భవానీ దీక్షదారులు ప్రత్యేక పూజలు జరిపారు.

అమ్మవారికి వెండి వస్తువుల బహూకరణ: ఉచ్చిలి విజయదుర్గమ్మ అమ్మవారికి బుధవారం గ్రామ సర్పంచ్ ఉర్రింకల మీరమ్మ, త్రిమూర్తులు దంపతులు కేజీన్నర వెండితో చేసిన ఆభరణాలను అమ్మవారికి సమర్పించారు. సంప్రోక్షణ అనంతరం వాటిని అమ్మవారికి అలంకరించారు. దాత కుటుంబ సభ్యులు అమ్మవారికి పలు పూజలు చేశారు.

నిమజ్జనం ఏర్పాట్లు పరిశీలన

కె.గంగవరం, (ఆంధ్రజ్యోతి): దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల ముగింపును పురస్కరించుకుని అమ్మవారి విగ్రహాలను కోటిపల్లి గోదావరి నదిలో నమజ్జనం చేసే భక్తులు అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని తహసీల్దార్ కె.శ్రీరామ ప్రసాద్ అన్నారు. మంగళవారం ఆయన కోటిపల్లి పుష్కరాల రేవులో నిమజ్జనం ఏర్పాట్లను పరిశీలించారు. పంచాయతీ అధికారులకు ఆయన పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఆర్ఐ వెంకట్రావు, వీఆర్వో స్వామి నాయుడు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

నేత్రపర్వంగా శరన్నవరాత్రి వేడుకలు

రావులపాలెం, (ఆంధ్రజ్యోతి): దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని ఆయా అమ్మవారి ఆలయాల్లో కుంకుమ పూజలు నేత్రపర్వంగా సాగాయి. ఈతకోట జాతీయ రహదారి చెంతన ఉన్న కనకదుర్గమ్మ ఆలయ ప్రాంగణంలో సామూహిక కుంకుమ పూజ జరిపారు. అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. రావులపాలెం కాలువగట్టు చెంతన ఉన్న కనకదుర్గమ్మ ఆలయంలో అష్టోత్తర పూజలు, నీరాజన మంత్రపుష్పం, తదితర పూజలు జరిగాయి. మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో అమ్మవారి ఆలయాలు, దేవీ మండపాల వద్ద నిర్వహించిన పూజల్లో భక్తులతో పాటు భవానీ మాలధారులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.

అమ్మవారి నిమజ్జనం

కపిలేశ్వరపురం, (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఆయా గ్రామాల్లో దేవీ శరన్నవరాత్రి వేడుకలను పురస్కరించుకుని బుధవారం అమ్మవారి నిమజ్జనం కార్యక్రమాలను జరిపారు. కపిలేశ్వరపురంలో అమ్మవారిని డప్పు వాయిద్యాలు, విచిత్ర వేషాలు, బాణసంచా కాల్పుల మధ్య అమ్మవారి గ్రామోత్సవాన్ని నిర్వహించారు. భక్తులు అమ్మవారిని దర్శించుకుని నైవేద్యాలు, పూలు, పండ్లు, చీర, రవిక సమర్పించి మొక్కుబడులు చెల్లించారు. అనంతరం గౌతమీ గోదావరి నదిలో అమ్మవారి నిమజ్జనాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. మండలంలోని ఆయా గ్రామాల్లో అమ్మవారిని ఊరేగించిన అనంతరం స్థానిక గౌతమీ గోదావరి నదిలో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమాల్లో ఆయా గ్రామస్థులతో పాటు అధిక సంఖ్యలో మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవాలకు ఆర్టీసీ ప్రత్యేక బస్సులు

ఆత్రేయపురం, అక్టోబరు 1(ఆంధ్రజ్యోతి): వాడపల్లి వేంకటేశ్వరస్వామి 11వ వార్షిక బ్రహ్మోత్సవాలకు ఆర్టీసీ ప్రత్యేక బస్సులు నడపనున్నట్టు ఆర్టీసీ రీజనల్ మేనేజర్ రాఘవకుమార్ పేర్కొన్నారు. బుధవారం ఆయన వాడపల్లి వేంకటేశ్వరస్వామిని దర్శించుకుని ఉపకమిషనరు నల్లం సూర్యచక్రధరరావుతో సమావేశమయ్యారు. కోనసీమ జిల్లాతో పాటు వివిధ జిల్లాల నుంచి ఈ నెల 10వ తేదీ నుంచి 18 వరకు జరగనున్న స్వామివారి బ్రహ్మోత్సవాలకు వివిధ జిల్లాల నుంచి ప్రత్యేక బస్సులు నడుపుతామన్నారు. జిల్లా వ్యాప్తంగా వాడపల్లికి నాలుగు డిపోల నుంచి 25 బస్సులు నడుపుతున్నామనారు. అనంతరం వాడపల్లి బస్సు స్టేషన్‌లో పర్యటించారు. కార్యక్రమంలో రావులపాలెం డిపో మేనేజర్ వైవీఎస్ కుమార్, గురవయ్యనాయుడు తదితరులు పాల్గొన్నారు.



వాడపల్లిలో అభివృద్ధి పనులు పరిశీలిస్తున్న ఇంజనీరింగ్ బృందం

అభివృద్ధి పనుల పరిశీలన: వాడపల్లి వేంకటేశ్వరస్వామి ఆలయంలో బుధవారం వివిధ అభివృద్ధి పనులను ఇంజనీరింగ్ అధికారుల బృందం పరిశీలించారు. వకుళమాత అన్నదాన భవన నిర్మాణంతో పాటు నూతన పార్కింగ్ ప్రదేశాలు, కోనేరు నిర్మాణ పనులు, రహదారులు, క్యూలైన్లు, టాయిలెట్లను వారు పరిశీలించి పలు సూచనలు అందించారు. ఆలయ చైర్మన్ ముదునూరి వెంకట్రాజు, ఉపకమిషనరు నల్లం సూర్యచక్రధరరావు, ఈఈ దుర్గేష్, డీఈ ఉదయ భాస్కర్, ఆయా పనులను పరిశీలించారు.

అన్నదాన ట్రస్టుకు విరాళం: వాడపల్లి వేంకటేశ్వరస్వామి ఆలయంలో నిర్వహిస్తున్న నిత్యాన్నదాన ట్రస్టుకు రాజమహేంద్రవరం తొర్రేడుకు చెందిన బొప్పన వెంకట ప్రణవ్ రూ.70,116 విరాళం అందజేశారు. ఆలయ సిబ్బంది దాతలకు స్వామివారి చిత్రపటం, ప్రసాదం అందజేశారు. బుధవారం వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తజనం స్వామివారిని దర్శించుకుని అన్నప్రసాదంలో పాల్గొన్నారు.

అనుమతుల్లేకుండా బాణసంచా విక్రయిస్తే చర్యలు

రావులపాలెం, అక్టోబరు 1(ఆంధ్రజ్యోతి): అనుమతుల్లేకుండా బాణసంచా విక్రయాలు సాగిస్తే చర్యలు తప్పవని రావులపాలెం టౌన్ సీఐ శేఖర్‌బాబు హెచ్చరించారు. రావులపాలెం పోలీస్‌స్టేషన్‌లో ఆయన మాట్లాడుతూ రావులపాలెంతో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో ఎవరైనా బాణసంచా అక్రమ నిల్వలు చేసినా, లేదా తయారు చేసినా చర్యలు తీసుకుంటామన్నారు.

విద్యార్థులకు అవగాహన

రావులపాలెం, అక్టోబరు 1(ఆంధ్రజ్యోతి): రావులపాలెం జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న ఇంటర్న్‌షిప్ శిక్షణ తరగతులు బుధవారంతో ముగిశాయి. ఈ సందర్భంగా కోఆర్డినేటర్ రమేష్, శిక్షకుడు వీరసంతోష్ మీ సేవ కేంద్రాలు, సచివాలయాలకు తీసుకువెళ్లి అక్కడ పరిస్థితులపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం జానకీదేవి తదితరులు పాల్గొన్నారు.



కోరంగి కాలువను పరిశీలిస్తున్న దృశ్యం

నీటిఎద్దడి రాకుండా చర్యలు తీసుకోండి

కె.గంగవరం, అక్టోబరు 1(ఆంధ్రజ్యోతి): కోరంగి కెనాల్ పరిధిలో శివారు భూములకు ప్రతి ఏడాది నీటిఎద్దడి తలెత్తుతోంది. వచ్చే రబీలో నీటి ఎద్దడి రాకుండా షార్ట్‌క్లోజర్‌లో కాలువలు తవ్వించాలని యర్రపోతవరం డీసీ అధ్యక్షులు నిడదవోలు సుబ్రహ్మణ్యేశ్వరరావు, కాజులూరు డీసీ అధ్యక్షులు లకాని కృష్ణ చైతన్య, సత్యం ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యం అన్నారు. మంగళవారం వారు నీటి సంఘాల అధ్యక్షులు, ఇరిగేషన్ శాఖ అధికారు లతో కలసి కోరంగి కెనాల్‌ను పరిశీలించారు. కార్యక్రమంలో యర్రపోతవరం వైస్ డీసీ కొరిపెల్ల సత్య శ్రీనివాస్, నీటి సంఘాల అధ్యక్షులు గుణ్ణం సూర్యనారాయణ మూర్తి, కొరిపెల్ల సురేష్, ఇరిగేషన్ ఎస్ఈఈ కె.గోపినాద్, ఈఈ వీవీవీ రామకృష్ణ, ఏఈ డి.కృష్ణత్రిమూర్తులు, కూటమి నాయకులు కొత్తపల్లి మురార్జీ, వాసంశెట్టి వెంకట రమణ తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో టెంపుల్ టూరిజం అభివృద్ధికి కృషి

రాష్ట్ర పర్యాటక, సినిమాటోగ్రఫీ మంత్రి దుర్గేష్

కొత్తపేట, అక్టోబరు 1(ఆంధ్రజ్యోతి): అంబేద్కర్ కోనసీమ జిల్లాను టెంపుల్ టూరిజం అభివృద్ధికి కృషి చేస్తానని రాష్ట్ర పర్యాటక సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. బుధవారం దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా కొత్తపేట శివారు బొరుసువారి సావరంలో ఉన్న విజయ కనకదుర్గమ్మ అమ్మవారిని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావుతో కలిసి దర్శించుకున్నారు. ఆలయ ఫౌండర్ బొరుసు వెంకట ఉదయభాస్కర్ వారిని సాదరంగా ఆహ్వానించారు. అమ్మవారిని వారు దర్శించుకుని పూజలు జరిపారు. మంత్రి దుర్గేష్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌ల నేతృత్వంలో ప్రభుత్వం టూరిజం అభివృద్ధికి విశేష కృషి చేస్తున్నదన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రసాద్ స్కీమ్‌లో దేవాలయాల అభివృద్ధి మరింత చురుకుగా సాగుతోందన్నారు. కోనసీమ ముఖ ద్వారమైన కొత్తపేట నియోజకవర్గంలో వాడపల్లి, మందపల్లి, ర్యాలి, అయినవిల్లి, అప్పనపల్లి, అంతర్వేది ప్రాంతాలను కలుపుతూ ఒక టెంపుల్ సర్క్యూట్ ఏర్పాటు చేసి టూరిజాన్ని అభివృద్ధి చేస్తామన్నారు. ఈ సందర్భంగా బొరుసు వెంకట ఉదయభాస్కర్, వసుధ దంపతులను ఆయన అభినందించారు. కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి బండారు శ్రీనివాస్, శిల్పి రాజకుమార్ వడయార్, సర్పంచ్ బూసి జయలక్ష్మి, వాసంశెట్టి సత్యనారాయణ, ముద్రగడ ఫణి, బూసి భాస్కరరావు, విష్ణుమూర్తి, గనిశెట్టి వీరేష్ తదితరులు పాల్గొన్నారు.



కొత్తపేట బి.సావరంలో విజయదుర్గమ్మను దర్శించుకున్న మంత్రి దుర్గేష్, ఎమ్మెల్యే సత్యానందరావు

బాలయోగికి ఘన నివాళులు

కొత్తపేట, అక్టోబరు 1(ఆంధ్రజ్యోతి): జీఎంసీ బాలయోగి జయంతిని పురస్కరించుకుని బుధవారం కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు తదితరులు నివాళులర్పించారు. పాత బస్టాండ్ సెంటర్లో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఆయన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో సర్పంచ్ బూసి జయలక్ష్మి, భాస్కరరావు, కంఠంశెట్టి శ్రీనివాస్, దేవపాటి వెంకటేశ్వరరావు, వాసంశెట్టి సత్యనారాయణ, బయ్యే రాంబాబు, పెనుమళ్ల అన్నవరం, రొట్టా వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

ఆలమూరులో...

ఆలమూరు, అక్టోబరు 1(ఆంధ్రజ్యోతి): దివంగత జీఎంసీ బాలయోగి జయంతిని ఆలమూరులో కూటమి నాయకుల అధ్వర్యంలో నిర్వహించారు. ఆలమూరులోని టీడీపీ కార్యాలయంలో బుధవారం బాలయోగి చిత్రపటానికి పలువురు నివాళులర్పించారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు ఈదల సత్తిబాబు, పార్టీ గ్రామ అధ్యక్షుడు ఈదల రాంబాబు అధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

స్టేట్ రిసోర్స్‌పర్సన్లుగా ఉపాధ్యాయుల ఎంపిక

ఆలమూరు, అక్టోబరు 1(ఆంధ్రజ్యోతి): డీఎస్సీ ద్వారా ఎంపికైన 2025 బ్యాచ్ అభ్యర్థులకు శిక్షణ ఇవ్వడానికి మండలం నుంచి ఇద్దరు ఉపాధ్యాయులు ఎంపికయ్యారు. మండలం నుంచి అద్దరి శ్రీనివాసరావు, ఉడతా వెంకటేశ్వరరావులను గణితం, సైన్సులలో శిక్షణ ఇవ్వడానికి ఎంపిక చేశారని ఎంఈవో అప్పాజీ తెలిపారు. వీరు ఈనెల 3వ తేదీ నుంచి 10 వరకు తూర్పు గోదావరి జిల్లా కొండగుంటూరు పాలిటెక్నిక్ కళాశాలలో జరిగే శిక్షణలో శిక్షణ ఇవ్వనున్నట్టు ఆయన తెలిపారు.

ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పేదలకు ఆసరా

రామచంద్రపురం(ద్రాక్షారామ), అక్టోబరు 1(ఆంధ్రజ్యోతి): ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పేదల జీవితాలకు ఆసరాగా నిలుస్తున్నాయని మంత్రి సుభాష్ అన్నారు. బుధవారం రామచంద్రపురం పట్టణంలో పలు వార్డులు, మండలంలో ద్రాక్షారామ, అన్నాయిపేట గ్రామాల్లో మంత్రి సుభాష్ పింఛన్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనరు రాజు, ద్రాక్షారామ సర్పంచ్ కొత్తపల్లి అరుణ, టీడీపీ పట్టణ అధ్యక్షుడు వుండవిల్లి శివ, ఏఎంసీ డైరెక్టరు నారపురెడ్డి బలరాం, గడి గోవిందు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పింఛన్ల పంపిణీ

ఆలమూరు (ఆంధ్రజ్యోతి): మండలంలో బుధవారం ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీలో అధికారులు, కూటమి నాయకులు పాల్గొన్నారు. ఆలమూరు, మూలస్థానం, చొప్పెల్ల గ్రామాల్లో టీడీపీ మండల అధ్యక్షుడు ఈదల సత్తిబాబు అధ్వర్యంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీని ప్రారంభించారు. పెదపళ్లలో టీడీపీ మండల కార్యదర్శి సలాది నాగేశ్వరరావు పింఛన్లు పంపిణీ చేశారు. ఆయా గ్రామాల్లో కూటమి నాయకుల అధ్వర్యంలో పింఛన్ల పంపిణీ నిర్వహించారు.

భక్తుల సౌకర్యాలకు మరిన్ని చర్యలు: ఎంపీ హరీష్



మండపల్లిలో సీసీ రోడ్డును ప్రారంభించిన ఎంపీ హరీష్, ఎమ్మెల్యే సత్యానందరావు

కొత్తపేట, అక్టోబరు 1(ఆంధ్రజ్యోతి): మందపల్లి శైవక్షేత్రానికి వచ్చే భక్తుల సౌకర్యాల కల్పనకు మరిన్ని చర్యలు తీసుకుంటున్నట్టు అమలాపురం ఎంపీ గంటి హరీష్‌మాధుర్, కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పేర్కొన్నారు. బుధవారం ఎంపీ ల్యాడ్స్ రూ.40 లక్షలతో నిర్మించిన సీసీ, బీటీ రోడ్డును ఎంపీ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మందపల్లి ఆలయానికి నడిచి వెళ్లే భక్తులకు, ఆయా గ్రామాల ప్రజలకు ఈ రోడ్డు నిర్మాణంతో ఎంతో ప్రయోజనం కలుగుతుందన్నారు. తన తండ్రి బాలయోగి జయంతి రోజున ఈ రహదారిని ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో బీసీ కోఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ రెడ్డి అనంతకుమారి, జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జ్ బండారు శ్రీనివాస్, ఆకుల రామకృష్ణ, కేవీ సత్యనారాయణరెడ్డి, ముత్యాల బాబ్జి, ధరణాల రామకృష్ణ, సిద్ధంశెట్టి సత్యనారాయణ, కంఠంశెట్టి శ్రీనివాస్, చిక్కం హనుమంతు, మందపల్లి ఈవో దారపురెడ్డి సురేష్ బాబు, సర్పంచ్ బూసి జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న చేనేత కార్మికుల రిలే దీక్షలు

కపిలేశ్వరపురం, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): అంగరలో శ్రీ గణపతి చేనేత సహకార సంఘం వద్ద చేనేత కార్మికుల రిలే నిరాహార దీక్షలు 4వ రోజు బుధవారం కూడా కొనసాగాయి. ప్రభుత్వం నుంచి రావాల్సిన బకాయిలు వెంటనే ఇప్పించాలని డిమాండ్ చేస్తూ వారు దీక్షలు చేపట్టారు. వారి దీక్షలకు నేలటూరు చేనేత కార్మికులు సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘ నాయకులు బల్లా కోటేశ్వరరావు, కట్టా రామారావు, శలా వీర్రాజు తదితరులతో పాటు అంగర చేనేత కార్మికులు పాల్గొన్నారు.

జీఎస్‌టీ సంస్కరణలతో ప్రజల జీవనం మెరుగు

రామచంద్రపురం(ద్రాక్షారామ), అక్టోబరు 1(ఆంధ్రజ్యోతి): జీఎస్‌టీ సంస్కరణలతో అన్ని వర్గాల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని మంత్రి సుభాష్ అన్నారు. బుధవారం రామచంద్రపురంలో నిర్వహించిన సూపర్ జీఎస్‌టీ, సూపర్ సేవింగ్స్ అవగాహన ర్యాలీలో మంత్రి ప్రసంగించారు. జీఎస్‌టీ సంస్కరణలతో ప్రజల్లో కొనుగోలు శక్తి పెరుగుతుందన్నారు. కార్యక్రమంలో సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యం, ఏఎంసీ చైర్మన్ అక్కల రిష్వంత్‌రాయ్, జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, ఎస్‌కెపిపి ట్రస్టు చైర్మన్ సలాది వెంకటప్పనాయుడు, టీడీపీ పట్టణ అధ్యక్షుడు వుండవిల్లి శివ, మండల అధ్యక్షుడు కొత్తపల్లి శ్రీను, మాజీ జడ్పీటీసీ మేడిశెట్టి రవికుమార్, మాజీ ఏఎంసీ చైర్మన్ గరిగిపాటి సూర్యనారాయణ, మాజీ కౌన్సిలరు దంగేటి గౌరీశంకర్, కూటమి నాయకులు కంచుమర్తి బాబూరావు, నారపరెడ్డి బలరాం, జాస్తి విజయలక్ష్మి, పైట్ల గజలక్ష్మి, పలివెల ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

జీఎస్‌టీపై రైతులకు అవగాహన

మండపేట, (ఆంధ్రజ్యోతి): జీఎస్‌టీ వల్ల కలిగే ప్రయోజనాలపై రైతులకు అవగాహన కల్పిస్తున్నామని మండల వ్యవసాయాధికారి ప్రభాకర్ తెలిపారు. వెలగతోడులో బుధవారం వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో వ్యవసాయ పరికరాలపై తగ్గిన జీఎస్‌టీపై తెలిపారు. ముఖ్య అతిథిగా ఆలమూరు వ్యవసాయ శాఖ ఏడి చౌదరి హాజరై రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రాజు, సాగునీటి సంఘ అధ్యక్షుడు బి.నాగేశ్వరరావు, మాజీ సర్పంచ్ ఎస్.అబ్బులు, సహకార సంఘ సీఈవో వంకా కృష్ణమూర్తి, ఆనంత కుమార్, బాలకృష్ణ, పలువురు రైతులు తదితరులు పాల్గొన్నారు.

తగ్గిన వ్యవసాయ ఉపకరణాలు

కె.గంగవరం, (ఆంధ్రజ్యోతి): జీఎస్‌టీ తగ్గుదలతో రైతులకు మేలు కలిగిందని వ్యవసాయశాఖ ఏడిఏ బి.నాగకుమార్ అన్నారు. మంగళవారం కె.గంగవరంలో ఆయన రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ కోటి లక్ష్మీనరసమ్మ, మాజీ సొసైటీ చైర్మన్ వట్టికూటి జానకిరామయ్య, వ్యవసాయశాఖ మండల అధికారి ఏ.సద్గురుమూర్తి, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పిల్లి బాలాజీ, దంగేటి నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.